# పాట

వి.నాగరత్న

ప్రపంచంలో దాదాపు ప్రతి మనిషికీ దొరికినవి నచ్చవో, లేక నచ్చినవి దొరకవో గానీ ఏదో ఒక అసంతృప్తి విధిగా వుండి తీర్తుంది.

నా మట్టుకు నాకు యథేచ్ఛగా ఎగిరే గువ్వలా, తోచినప్పుడు వీచే గాలిలా, పూచే పూవులా, కేరింతలు కొట్టే పసిపాపలా, అడ్డదిడ్డంగా వచ్చిపోయే తరంగాల్లా వుండడం అంటే ఇష్టమూ! అది నా స్వభావం కూడా. ఆలాంటిది ఇరవై నాలుగ్గంటలూ (సారీ నిద్రపోయే సమయం తీసేయాలనుకోండి) పంక్చువాలిటీ, డిసిప్లిన్ అంటూ మొత్తుకునే మొగుడు దొరకడం ఎన్ని జన్మల పాపఫలమో అని తెగ బాధపడుతుంటాను.

నిజం చెప్పాలంటే నాకో యంత్రం భర్తగా దొరికింది. అతగాడికి మూడ్సూ, గీడ్సూ ఏమీ వుండవు. గిజగిజలాడే చలిలో అయినా సరే అలారం మోగిందంటే ఠంచనుగా లేచి తీరాల్సిందే! ఈదురుగాలయినా, కుండపోత వర్షమయినా అనుకున్న చోటుకి పోయి తీరాల్సిందే! పనుల విషయంలో జాప్యం కూడదు. ఎక్కడి వస్తువు అక్కడ తప్పించి అంగుళం ఆవతలికో, ఇవతలికో జరక్కూడదు.

ఒక అచ్చటా ముచ్చటా లేదు. సరసం సల్లాపం అసలే తెలీవు. ఓ పాట విందామనో, ఓ డాన్సు చూద్దామనో ధ్యాసే వుండదు. మరమనిషికీ, మూర్తికీ పెద్దగా తేడా లేదు.

ఈ దిక్కుమాలిన సమయపాలన, క్రమశిక్షణలు నన్ను అనుక్షణం శాసిస్తాయని కల్లో కూడా అనుకోలేదు. వైవాహిక జీవితం చక్కటి డ్యూయెట్లా సాగిపోతుందనుకున్నానే గానీ మూర్తి లాంటి మొగుడు దొరికి సోలో పాడుకునే పాటి స్వేచ్ఛని కూడా కోల్పోతానని ఊహించి చావలేదు.

నాకు పాటలంటే ప్రాణం. ఈ ప్రపంచంలో పాట అనేది ఒకవేళ లేనట్టయితే అసలు నేనేమైపోయేదాన్నో, ఎంత అధఃపాతాళంలో వుండేదాన్నో. కానీ మా ఆయనకి పాటలు వినడం, కథలు చదవడం మొదలైనవి పనిలేని బేవార్స్‌గాళ్ళు చేస్తారనే చులకన భావం వుది. నేనెంత వాదించీ అతడి ధోరణి మార్చలేకపోయాను. ఓ మంచీ పాట విని ఆనందించలేని మూర్తిని చూస్తే నాకు మహా చిత్రంగా, జాలిగా, కోపంగా, విసుగ్గా వుంటుంది.

పాట పేరెత్తితే ఝాన్సీనే గుర్తొస్తుంది. తను బహుశా పుట్టగానే ఏడ్చి వుండదు. ఏ రాగమో ఆలపించి వుంటుంది. మా ఇద్దరికీ చెలిమి కుదరడం ముఖ్యంగా నా అదృష్టమే అన్పిస్తోంది.

ఇంటర్, డిగ్రీ ఇద్దరం కలిసే చదివేం. పాత, కొత్త, సరదా, విషాద భేదం నేకుండా అనేక పాటలు పాడుకునే వాళ్ళం. సాయంత్రాలూ, ఆదివారాలూ వాళ్ళింట్లోనో, మా ఇంట్లోనో డాబా మీదికి వెళ్ళిపోయి పాటలు వింటూ, పాడుకుంటూ, ముచ్చట్లు చెప్పకుంటూ సంవత్సరాలని సెకెన్లలా గడిపేశాం!.

ఇంటా బయటా కూడా మాకు పాటల పిచ్చివాళ్ళని పేరు. అడపాదడపా పెద్దవాళ్ళు మందలించిన సందర్భాలూ వున్నాయి కానీ పరిస్థితి ఎప్పుడూ విషమించలేదు.

ఝాన్సీ ఎమ్మే చేస్తుండగానే మాలాంటి పాటలపిచ్చి వున్న వ్యక్తినే వలచి వరించింది. అతను సిటీలో అప్పుడప్పుడూ ప్రోగ్రామ్స్ ఇచ్చే ఒక మంచి సింగర్.

ఆ పెళ్ళిని ఝాన్సీ పెద్దలు ఎంతో వ్యతిరేకించారు. "చెప్పకోదగ్గ ఉద్యోగమూ కాదు. వెనుక పెద్దలు గడించిన సంపదలూ లేవు. నువ్వయినా చెప్పమ్మా గీతా! అతడిని చేసుకోవద్దని!" అంటూ ఝాన్సీ వాళ్ళ అమ్మగారు నాకెంతగానో చెప్పారు. వాళ్ళ మాటలే గొంతులో విన్పించాను గాని ఝాన్సీ ఎవరి మాటలూ వినడానికి సిద్ధంగా లేదు.

"ఇష్టమైతే రిజిస్ట్రార్ ఆఫీసుకి రా! లేకపోతే మానుకో! అంతే గానీ ఇలాంటి చచ్చు హితబోధల కోసం టైం వేస్ట్ చేయకు. ఇంత సమయంలో మంచి పాటలు మూడు వినేవాళ్ళం" అంటూ నవ్వేసింది.

అవన్నీ ఇప్పటికీ నాకు నిన్న మొన్న జరిగినంత ఫ్రెష్‌గా గుర్తున్నాయి. కోరుకున్న వాడితో ఝాన్సీ పెళ్ళి నిర్విఘ్నంగా జరిగిపోయింది. తన జీవిత పల్లవికి మధు చరణమై చేరాడు.

పీజీ పూర్తవ్వగానే సగటు ఆడపిల్లలా పెద్దలు తెచ్చిన సంబంధం బుద్ధిగా చేసుకున్నాను.

పెళ్ళిళ్ళయ్యాక ఝాన్సీ, నేనూ కలుసుకోవడాలు తగ్గినప్పటికీ ప్రేమ మాత్రం రవ్వంత తరగలేదు.

మా ఆయన క్యాంపుకెళ్ళినా, వూరెళ్ళినా నేను ఇల్లు తాళం పెటపేసి ఝాన్సీ దగ్గరికి పరుగెత్తుతుంటాను. తను కూడా వీలున్నప్పుడల్లా వచ్చి వెదుతుంటుంది.

ఈవేళ అలాంటి సువర్ణావకాశమే వచ్చింది. ఉదయమే మూర్తి ఏ.పీ. ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళ్ళాడు. అంతే నేను ఫటఫటా అంట్లు తోమేసి (మా పని మనిషి రెండ్రోజులుగా జ్వరమొచ్చి రావడం లేదు) ఇల్లూడ్చేసి, స్నానం చేసేసి ఝాన్సీ ఇంటికి పరుగెత్తేను.

నే వెళ్ళేసరికి ఝాన్సీ "ఎటో వెళ్ళిపోయింది మనసు ఇలా ఒంటరయ్యింది మనసు...." అని పాడుతూ వంటింట్లో పచ్చిమిరపకాయలకి తొడిమెలు తీస్తోంది.

---

**మొగుడు ఢిల్లీకి కేంప్ వెళ్ళిపోవడమే భార్యకి వరమా? స్నేహితురాలితో ఆడుతూ, పాడుతూ ఆనందంగా గడపవచ్చు. అవును మరి! ఈస్తటిక్స్ తెలియని భర్త ఇంట్లో లేకుంటేనే సుఖం.**

"హాక్..వాట్ ఏ సడెన్ సర్ప్రయిజ్! ఇది కలయని నేననుకోనా..." అని రాగం తీసింది.

"కలయో! మాయో! వైష్ణవ లీలా తెలిసి తెలియని అయోమయ ములో...." నేనూ పాడేను.

"హాయ్ ఆంటీ హౌఆర్యూ?" అంటూ సోనీ ఆవలిస్తూ వచ్చి పక్కన నిల్చుంది.

"ఏం సోనీ! ఇప్పుడు లేచావా! ఇంత లేటా?" అన్నాను.

"నేను చాలా బెటర్. లీల ఇంకా లేవలే!" అంది నవ్వుతూ.

లీల తనకంటే రెండేళ్ళు పెద్దది. అయినా సోదరిని సోనీ పేరుతోనే పిలుస్తుంది.

అప్పటివరకూ లో సౌండ్‌లో వున్న టేప్ రికార్డర్‌లో కేసెట్ మార్చి వాల్యూమ్ పెంచి కాఫీ కలుపుకొచ్చి ఇచ్చింది సోనీ.

"నేను వంట చేయలేదు. నా భోజనం కూడా ఇక్కడే!" అన్నాను.

"ఒక వేళ వంట చేసివస్తే నాలుగు అంటించేదాన్ని" అంది ఝాన్సీ.

నేను కొద్దిపాటి సహాయం చేస్తుంటే ఝాన్సీ కబుర్లు చెబుతూ వంట చేస్తోంది.

"మధ్యలో టైం కూడా చూడవే తల్లీ! నీకు ఆఫీసుకి లేటయితే కష్టం. నీతో పాటు బయల్దేరి నేనూ వెడతాను' అన్నాను.

"మీ ఆయన పంక్చువాలిటీ నీక్కూడా సంక్రమించిందా తల్లీ? ఈ రోజు నేనసలు ఆఫీసుకి పోవడం లేదు." అంది.

"ఇది మరీ బావుంది. కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్ట యుందే?" అన్నాను.

"ఒకరోజు మనం ఆఫీసుకి పోక పోతే ఆఫీసేం మూతపడదు, కాల మేమీ స్తంభించదు"అంది.

నేనిక రెట్టించలేదు.

కామాలూ, ఫుల్‌స్టాపులూ లేకుండా మాట్లాడుకున్నాం. మధ్యలో ఝాన్సీ కూనిరాగాలు సరే సరి. కుక్కర్ ఒక పక్కన, మిల్క్ బాయిలర్ మరో పక్కనా లయబద్ధంగా విజిలేస్తున్నాయి. ముందు గదిలో "చలో ఇక్ బార్ హమ్‌సే అజ్‌నబీ..." అంటూ టేప్ లోంచి హైపిచ్‌లో విన్పిస్తోంది.



"అమ్మా ఇప్పుడు నీళ్ళొస్తున్నాయి. పట్టుకుందామా! మళ్ళీ రేపు ఇస్తాడో లేదో?" అంటూ సోనీ వచ్చి ప్లాస్టిక్ బకెట్టు తీసుకెళ్ళింది.

"నీళ్ళు ఇవాళ వచ్చేరోజు కాదే. ఏ నిమిషానికి నీళ్ళు వస్తాయో ఎవరూహిం చెదరు..." రాగం తీసింది ఝాన్సీ.

సోనీ పరుగు లాంటి నడకతో నీళ్ళ బకెట్ తెచ్చి ఫిల్టర్‌లో పోసి "ఆడుతు పాడుతు పని చేస్తుంటే అలుపూసొ లుపేమున్నదీ!" అని పాడుకుంటూ వేగంగా ఖాళీ బకెట్‌తో వెళ్ళింది.

నేను మువ్వులపాడితో టొమేటో పచ్చడి చేసే ప్రయత్నంలో వున్నాను.

ముందు గదిలో కేసెట్ మారింది.

'మా జేదు నీవని-ఏరేరి తేనా మారేదు దళములు-నీ పూజకు..." మార్దవ స్వరంతో భక్తి గీతం ఒస్తోంది. ఝాన్సీ భర్త మధు స్వరంతో అలిపి ఆలపిస్తున్నాడు.

"జానీ! టీ! జానీ!టీ!" మధ్యలో అడుగుతున్నాడతను.

ఝాన్సీ ఫ్లాస్కులోంచి కప్పులోకి టీ వంపుకొని తీసుకెళ్ళి ఇచ్చి "గీత వచ్చింది! మూర్తి కేంపుకెళ్ళాడట" అంది.

"హలో గీతా! "హౌ ఆర్‌యూ?" అన్నాడు మధు వంటింట్లోకొచ్చి.

"ఎంత సేపయింది వచ్చి?" అన్నాడు మళ్ళీ.

"మీ ఆవిడ "ఎటో వెళ్ళిపోయింది మనసు" అని పాడుతున్నప్పుడు" అంటూ నవ్వేను.

"నిజమే ఆవిడకిప్పుడు మనసే లేదు. అది మీ దగ్గరే వుంటున్నట్టుంది" అన్నాడు.

"ఛఛ! లేదండీ! ఏ సుబ్బల క్ష్మికో, జేసుదాసుకో ఇచ్చేసుంటుంది" అన్నాను.

మధు నవ్వుతూ హాల్లోకి వెళ్ళిపో యాడు.

సోనీ నా దగ్గర పచ్చడి కాస్త పెట్టిం చుకుని రుచి చూస్తూ. "వెన్నెలవే వెన్నె లవే మిన్నే దాటి వస్తావా! విరహావా జోడీ నువ్వే..." పాట హమ్ చేస్తూ, స్టెప్పులు వేస్తోంది. సోనీ ఎంత అల్ల రిగా, చిలిపిగా వుంటుందో అంత ప్రేమగా, ఆత్మీయంగా వుంటుంది.

"ఝాన్సీ నాకెటూ పిల్లల్లేరు! సోనీనివ్వరాదోయ్ పెంచుకుంటాను" అన్నాను.

"తీసుకెళ్ళు తల్లీ! అంతకంటే కావ ల్సిందేముంది? ఆ స్టెప్పుల హోరు భరించలేక తలనొప్పితో చచ్చిపోతున్నా మని మాకింది పోర్షన్ వాళ్ళు మొత్తు కుంటున్నారు" అంది.

"అయామ్ రెడీ ఆంటీ! ఈ రోజే వచ్చేయనా? నేను ఒక్కరోజు లేక పోతే ఆవిడకే తెలిసొస్తుంది. మొత్తం పనంతా చేసేది నేనే. లీల వుందంటే లేవనే లేవదు, లేచినా వేస్ట్. ప్చ్!.. లేను లేకపోతే అసలు వీళ్ళు తిండేం తింటారు?" అంది కాలర్ సరిచేసు కుంటూ.

"అవునవును. నువ్వు పుట్టకముందు మేం తిండే తినలేదు. వెనకటికెవరో ఒక తిక్క పెళ్ళాం "నేను పుట్టకపోతే పెళ్ళెలా చేసుకునేవాడివి" అందట మొగుడితో" అంది ఝాన్సీ వెక్కి రింపుగా.

సోనీ మూతి మూడొంకర్లు తిప్పి 'చికుబుకు చికుబుకు రైలే.. అది రెనులే నీ స్టైలే..." అని పాడి వంటింట్లోంచి వెళ్ళిపోయింది.

మధు హాల్లోంచే "మూర్తి దర్శనాలే లేవే ఈ మధ్య?" అన్నాడు నన్ను ఉద్దేశించి.

నేను విని వూరుకున్నాను.

"సర్లే! అందరూ మనలా పాటల్తోనే కాలక్షేపం చేస్తారా? ఆయనకి టైమ్

ఈజ్ మనీ. అందుకే ఇల్లు కూడా కట్టేరు. మనమిలాగే అద్దె ఇళ్ళు పట్టుకుని వేళ్ళాదుతున్నాం!" అంది ఝాన్సీ.

"సొంతిల్లు వున్నంతలో సరిపోతుందా! సంతోషం ముఖ్యం" అన్నాను.

"ఏం! ఇప్పుడు నీ సంతోషానికి లోటేమొచ్చింది? డబ్బుకి ఇబ్బంది లేదు. అత్తా, మామా, పిల్లాపీచూ బాదరబందీ ఏమీ లేదు" అంది.

"అవును లింగూ లిటుకూ అంటూ లంకంత కొంపలో ఇద్దిరమీ బిక్కుబిక్కుమని గడపుతుంటే ఎంత బాగుంటుందో మాటల్లో చెప్పగలనా?" వ్యంగ్యంగా అన్నాను.

"నాకు నీవు, నీకు నేను..." అంటూ డ్యూయెట్లు పాదుకుంటే సరి" అందది.

"హయ్యో సంబడం. మా ఆయనకి ఓ కూనిరాగం వచ్చినా నేనీ భూమ్మీద ఆగేదాన్ని కాను" అన్నాను.

"అతనే పాడాలా? టేప్ ఆన్ చేసి స్టెప్పులు వేసినా చాలు...తరంగాలు నవ్వుతూ చారుకి పోపు పెట్టోంది ఝాన్సీ.

నేను బోంబే నుంచి భువనేశ్వర్ వరకూ మూతి సాగదీసి నిట్టూర్పు విడిచాను.

పని చకచకా ముగిసింది.

మధు టిఫిన్ చేసి ఆఫీసుకి వెడ్తూ తను త్వరగా వచ్చేస్తాననీ, నన్ను వుండమనీ చెప్పి వెళ్ళాదు.

పిల్లలకి ఎటూ సెలవులే గనుక ఇంట్లోనే వున్నారు.

ఝాన్సీ స్నానం చేసొచ్చేలోపు సోనీతో కొత్త పాటలనేకం పాడించుకుని విన్నాను.

పన్నెండున్నరకి లేల లేచింది. "అరరే! ఆంటీ! ఎంత సేపైంది వచ్చి" అంది.

నేను నవ్వి జవాబు చెప్పబోతుండగానే "చాలా సేపైందిగానీ 'అపుడే తెలవారెనేమి, పన్నెండు దాటెనేమి?"— అని పాదుకుంటూ నీ కార్యక్రమాలు ముగించిరా" అంది సోనీ.

"రాత్రి లేట్‌నైట్ షో 'అభిమాన్' చూసి పదుకున్నాను ఆంటీ! ఎటూ సెలవులేగా లేటుగా లేస్తే ఏంపోతుంది? మా అమ్మే నయం. చెల్లెలు కాదు నాపాలిటి అత్తగారు!" అని బుంగమూతితో వెళ్ళింది లీల.

ఝాన్సీ ఎంత మంచి తల్లో కదా! పిల్లల ఇష్టాఇష్టాలక్కూడా విలువ ఇస్తూ కావలసినంత స్వేచ్ఛ ఇచ్చే తల్లులు ఎంతమంది వున్నారు? తుమ్మడానికీ, దగ్గడానికీ కూడా ఆంక్షలు పెడ్తూ ఏమాత్రం ఏమరపాటుగా వున్నా ఎక్కడ చెడిపోతారో అన్నట్టు లక్ష కళ్ళతో కాపాడుతుంటారు.

పిల్లలు అపసవ్య నడతలు నడిచేంత అశ్రద్ధ చేయమనో, విచ్చలవిడితనమే స్వేచ్ఛ అనో కాదు నా భావం.

పెళ్ళి కాకముందు ఎప్పుడయినా కాస్త ఆలస్యంగా లేస్తే చాలు మా అమ్మ " ఆడపిల్లవేనా నువ్వు? ఇప్పుడా లేచేది? రేపు అత్తగారింటికెళ్ళేక, ఇదేం పెంపకమని మమ్మల్ని తిట్టిపోస్తారు" అంటూ మొదలెట్టి అష్టోత్రం చదివేది.

ఇక పెళ్ళయ్యాక సంగతి చెప్పనే

మన జాతి పక్షులకి అంటే ఫ్రీబర్డ్‌లా, డ్రీమ్‌గార్ల్స్‌లా వుండాలనుకునే వాళ్ళకి అతను సూటవ్వడు. ఒక్కోసారి డైవోర్స్ ఇచ్చేద్దామనిపిస్తుంది. కానీ గాలిని కూడా శాసించేవాడు ఆఫ్టరాల్ భార్యని కంట్రోల్‌లో పెట్టలేకపోయానని ఏడ్చేస్తాడని అంతపని చేయలేదు" అన్నాను నవ్వుతూ.

కబుర్లతో భోజనం ముగించాం.

ఇక పాటల కచేరీ మొదలైంది.

"చోలీకే నీచేక్యా హై, చునరీకే నీచే క్యా హై.." అంటూ మత్తు గొంతులో అద్భుతంగా పాడింది సోనీ.

మొదటి రెండు పాదాలూ వెకిలగానే వున్నప్పటికీ ఆ ట్యూన్ మాత్రం అపురూపం. అపూర్వం అని సంగీతప్రియులు అంగీకరించి తీర్తారు.




అవసరం లేదు. అలారం మోగాక అర నిమిషం ఆలశ్యం చేస్తే చాలు ఇక మూర్తి ముఖం చూడలేం. అతడు సాధారణంగా నోరు పారేసుకోడు. ఒక ఎక్స్‌ప్రెషన్ చాలు లక్ష అర్థాలు పలికించ ఆ సీరియస్‌నెస్ జీర్ణించుకోవడం చేతగాక కీ ఇచ్చిన బొమ్మలా మసలుకోవడమే బెటరని ఇలా అతను ఊళ్ళో లేనప్పుడు మాత్రం...

"ఏంటి తల్లీ! దీర్ఘాలోచన? అప్పుడే మూర్తి మీద బెంగా?" అంది ఝాన్సీ తల తుడుచుకుంటూ వచ్చి.

"బెంగా? గోంగూరా? మూర్తి న్యాలోజులు ఆలస్యంగా వస్తే బాగుణ్ణు అనుకునే బాపతు నేను. ఝాన్సీ! ఒక రకంగా సగటు ఆడపిల్లకి నచ్చే లక్షణాలు మూర్తిలో వున్నాయి. కానీ..

పాట అయిపోగానే ఆకాశం మంచి ఠపీమని కిందికి జారిపడ్డంత దిగులేసింది.

"నెక్స్ట్ లీల! కమాన్ సింగ్' అంది ఝాన్సీ.

"పక్క సీటులో అవ్వే వుంటే టేకిటీజీ పాలసీ

సండే నాడే పండగ వస్తే టేకిటీజీ పాలసీ.."

మళ్ళీ సోనీ అందుకుంది "కొంటెగాణ్ణి కట్టుకో, కొంగుకేసి చుట్టుకో వాలు కళ్ళ చిన్నదానా.."

"ఆంటీ! ఇప్పుడు మీరు" అంది లీల.

"మౌనమె నీ భాష–ఓ మూగమనసా తలపులు ఎన్నెన్నో–కలలుగ కంటావు.." పాడేను. నా పాట అయిపోగానే ఝాన్సీ అందుకుంది. "పాడమని నన్నడగవలెనా! పరవశించి పాడనా..."

కాలింగ్ బెల్ మోగితే లీల వెళ్ళి తలుపు తీసింది. వచ్చింది వాళ్ళ నాన్నగారే.

"తూ చీజ్ బడీ హై మస్త్ మస్త్..." అని సోనీ మొదలెట్టగానే లీల కూడా శృతి కలిపింది.

"గానా బజానాలో నేనూ జాయినవ్వనా? అంటూ వచ్చి సోఫాలో కూర్చున్నాడు మధు.

"వైనాట్ పప్పా! ఇట్స్ యువర్ ఛాన్స్ నో!" అని పిల్లలిద్దరూ చప్పట్లు చరిచారు.

"హమే ఔర్ జీనేకీ చాహత్ నా హోతీ, అగర్ తుమ్ నహోతే..." బ్రహ్మాండంగా పాడేదు మధు.

సోనీ వెళ్ళి, వాళ్ళమ్మ చెవిలో ఏదో వూది వచ్చి కూర్చుంది.

"సాసాల్ ఫహాలే, ముఝే తుమ్ సే ప్యార్ థా...

ఆజ్ భీహై, ఔర్ కల్‌భీ రహేగా..." ఝాన్సీ పాడింది వాళ్ళాయనకి ధీటుగా.

"స–సరాగాలాడాలి.

రి– రిథం కలిపి

గ– గలాటా చేయాలి

మ– మనం కలిసి.." మొదలెట్టింది సోనీ.

అంతా కోరస్‌గా గొంతులు కలిపేం.

చీకటి పడేవరకూ అలాగే కులాసాగా గడిపేం. మరోసారి టీ సేవించి బయల్దేరేను మా ఇంటికి.

"మూర్తి వచ్చేవరకూ వుండొచ్చుగా" మరోసారి బ్రతిమాలింది ఝాన్సీ.

"సర్లే! మూడ్రోజులు మీ ఇంట్లోనే వుంటే నా ఇన్ –డిసిప్లిన్‌కి ఒళ్ళు మండి హైబీపీ తెచ్చేసుకోగలదు మూర్తి" అని నవ్వుతూ వీడ్కోలు తీసుకున్నాను.

మళ్ళీ ఎప్పుడో ఝాన్సీని కలిసేవరకూ నా స్వేచ్ఛకి సంకెళ్ళు వేసి, నా స్వరాన్ని సమాధి చేసి రొటీన్‌లో పడిపోవాలి.

'అంతే మరి!"

జీవిత భాగస్వామిని మన ఆసక్తులు, అభిరుచులకి అనుగుణంగా స్వయంగా ఎంచుకోకపోతే పెళ్ళి లాటరీయే అవుతుంది. బహుమతులు కోటికొక్కరిని వరించినట్టు సానుకూలమైన సహచరులు అరుదుగా దొరుకుతారు. ●